# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 3 ఆగస్టు 2025 | ■ 12 పేజీలు




హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే

## సోపతి తీపిని పంచుకుందాం

- కులాలు, మతాలు వేరైనా వీరిద్దరు ఒకటే..
- ఇరువర్గాల పండగలకూ హాజరు..
ఎవరి ఇంట్లో శుభకార్యాలకైన..
- స్వార్థం లేనిది స్నేహం
- బంధువుల్లోనూ ఆశ్చర్యం
- నేడు స్నేహితుల దినోత్సవం
- సెలబ్రేషన్స్‌కు యూత్ స్పెషల్ ప్లాన్స్

*- స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం*

దోస్తులకు రోజులుంటాయా..? పలకరించనిదే పొద్దుగూకని ప్రాణస్నేహానికి ఒక్క స్నేహితుల రోజెంతో ఆనందాన్నిస్తుంది? భుజంమీద చెయ్యేసి సకల బిడియాలను పారదోలే దోస్తానాకు ఎన్నో రుచులు! ప్రపంచమంతా నీకు ఎదురు నిలిచినప్పుడు నీ పక్కన ఉండేవాడే స్నేహితుడు.. కులం, మతం, ఆడా, మగా, వయసు తేడా ఏదీ గిరిగీయలేనిది కదా స్నేహం. కలగలసిన కన్నీళ్లు, వెన్నుతట్టిన చేతులు, గుండెకవాటాలు తెరచి చదివిన భావోద్వేగాలు, ఆపదలో నిలిచిన సోపతి, చెప్పకుండానే అర్థం చేసుకునే అనంత ఆనందబంధం స్నేహం. కావ్యంలాంటి జీవితంలో తియ్యని జ్ఞాపకం స్నేహం. 11లో



# నేడు మీనాక్షి నటరాజన్ పాదయాత్ర





- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు హాజరుకానున్న ముఖ్యనేతలు
- పెద్ద సంఖ్యలో పాల్గొననున్న పార్టీ నాయకులు, శ్రేణులు
- బాదన్‌కుర్తి ఘన స్వాగతం
- పార్టీ కార్యకర్తలతో సమావేశం.. శ్రమదానం

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపటనున్న జనహిత పాదయాత్ర  నేడు ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం బాదన్‌కుర్తి వద్ద నుండి ప్రారంభం కానుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొననున్నారు. 8

## ఉమ్మడి జిల్లాకు
# పతకాల పంట

- గవర్నర్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డులు
- స్వీకరించిన కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ ధోత్రే
- ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌కు బంగారు పతకం
- నిర్మల్ జిల్లా పెంబికి కాంస్యం
- ఆసిఫాబాద్‌కు అత్యుత్తమ పురస్కారం



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పతకాల పంట పండింది. మంచి పరిపాలనతో ఆయా విభాగాల్లో సమర్థవంతంగా అభివృద్ధి పనులు నిర్వహించినందుకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం, నిర్మల్ జిల్లా పెంబి మండలం, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లకు జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించాయి.** శనివారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో సమ్మాన్ సమారోహి కార్యక్రమంలో గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఉమ్మడి జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డులురావడం పట్ల అధికారులు, ఉద్యోగుల అభినందనలు వెల్లువెత్తాయి.

## గనిలో ప్రమాదం
# బొగ్గుపెల్లలు మీద పడి కార్మికుడు మృతి

10





- ఎస్‌డీఎల్ యంత్రం మొరాయించడంతోనే ప్రమాదం..
- యజమాన్యం తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు..గనిపై ఆందోళనలు.
- సింగరేణి నిర్లక్ష్యం వల్లే గని ప్రమాదం
- మంత్రి వివేక్ వెంకటస్వామి








# విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

- ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య
- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు
- ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి
- కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేకానంద





**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి ప్రారంభించి విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహాశిల్దార్ సతీష్ కుమార్, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేయం జరిగిందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంట శాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఆదివాసీల అభివృద్ధిని పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### జన్నారం మండల సమస్యలపై సీపీఐ పోరుబాట
### టైగర్ జోన్ పేరుతో ప్రజలను తరలించే యత్నం
### పైళ్ళ అశయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం మల్యాల ఆదివాసి గూడెన్ని సీపీఐఎం, ఆదివాసీ సంఘం నాయకులు సందర్శించి, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకోవడం జరిగింద సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ తెలిపారు. మండలంలోని మాల్యల ఆదివాసీ గూడెం ఏర్పడి శతాబ్దాలు గడిచిపోయిన నేటికీ ఆదివాసీలు, గుడెలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ గూడెంలో ఎటూ చూసిన సమస్యలే తాండ విస్తున్నాయన్నారు. ప్రకృతి ఒడిలో జీవిస్తున్న ఆదివాసీల ఆగం చెయ్యడం కోసం కావ్వల్ టైగర్ జోన్ పేరుతో మల్యాల గూడెం ను ఖాళీ చేయించడం కోసం ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయి. అభివృద్ధిని చెయ్యని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను ఆగం చేసే పనులను మానుకోవాలని, లేకుంటే పోరు బాట పట్టవలిసి వస్తుందని అన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిల వ్యవస్థలో ఉంది. తాగడానికి మంచినీళ్లు కూడా లేని దుస్థితి. పెద్దవాగు పొంగితే గ్రామస్తులకు రాకపోకలు ఆగిపోతాయని గ్రామస్తులు నాయకులకు తమ ఆవేదన చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే ఆ వాగు పై బ్రిడ్జి నిర్మించాలన్నారు. ఆ గిరిజన గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆ గ్రామాన్ని సందర్శించినవారిలో కనికరం అశోక్ సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి),ఆదివాసీ నాయకులు ఆత్రం రవి కుమార్,ముడితే భీమయ్య, మహేష్, రాజు, గడ్డం రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల విపత్తు నివారణపై న్యాయ అవగాహన సదస్సు







**ముథోల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ బాసరలో జిల్లా న్యాయ సేవా సంస్థ, నిర్మల్ సమన్వయంతో "ర్యాగింగ్ నివారణ, మాదకద్రవ్యాల విపత్తు నివారణ" పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, భైంసా మేజిస్ట్రేట్ శ్రీ దేవేంద్ర బాబు, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్, భైంసా ఏఎస్పీ అవినాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ "మా విశ్వవిద్యాలయం డ్రగ్స్, ర్యాగింగ్‌కు పూర్తి వ్యతిరేకంగా ఉంటుందన్నారు. క్యాంపస్‌ను ర్యాగింగ్, మాదకద్రవ్య రహితంగా ఉంచడమే మా లక్ష్యం" అని చెప్పారు. సమాజంలో డ్రగ్స్ బారినపడి ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. జీవితంలో దేన్నైనా ఆడవచ్చు కానీ జీవితంతో ఆడుకోవద్దు అనే సూత్రాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ.. ర్యాగింగ్ అంటే ఏమిటి? దాని ప్రభావాలు ఎలా ఉంటాయి? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, డ్రగ్స్ వలన జరిగే దుష్పరిణామాలు, ప్రభావాలను విశ్లేషించారు. ర్యాగింగ్‌పై ఫిర్యాదు వచ్చినట్లయితేకఠినంగా శిక్షలు విధించ బడతాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ చరిత్రను వివరిస్తూ, 1832-44లో చైనా-బ్రిటన్ మధ్య జరిగిన డ్రగ్ యుద్ధాలను ప్రస్తావిస్తూ, డ్రగ్స్ తీసుకోవడం, అమ్మడం, పంపిణీ చేయడం ఎంత ప్రమాదకరమని అన్నారు. ప్రత్యేక అతిథి సీనియర్ సివిల్ జడ్జి రాధిక మాట్లాడుతూ.. "న్యాయ వ్యవస్థను పేదల కు మరింత సమర్థంగా అందించేందుకు న్యాయ సేవా సంస్థ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఎస్సి, ఎస్టిలు, మహిళలకు న్యాయ పరంగా ఎక్కువగా ఉపయోగపడుతున్నాం" అన్నారు. న్యాయ పారా వాలంటీర్ల అవసరం ఉన్నందున ఆర్జీ యూకేటీ విద్యార్థులు ముందుకొస్తే అవకాశం ఉంటుంది అని తెలిపారు. నిర్మల్ జిల్లాలో 400మంది లీగల్ పారా వాలంటీర్లు పనిచేస్తున్నారని, తెలిపారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్ ఫోరంను పారా వాలంటీర్లుగా ఎంపిక చేశామని వివరించారు. ర్యాగింగ్ విషయంలో మాట్లాడుతూ, 1996లో తమిళనాడులో ఎంబిబిఎస్ విద్యార్థి ఒకరిని సీనియర్‌లు ర్యాగ్ చేయడం వల్ల మృతి చెందిన ఘటన అనంతరం, 199 7లో తమిళనాడు ప్రభుత్వం ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని తీసు కొచ్చిందని గుర్తు చేశారు. ర్యాగింగ్ చిన్న ఘటన నుంచి పెద్ద ప్రమాదంగా మారే అవకాశముండడంతో, ఒక్కసారి కూడా ఉపేక్షించకూడదని, ర్యాగింగ్‌కి సంబంధించి ఫిర్యాదులు తప్పనిసరిగా కమిటీకి ఇవ్వాలని, దర్యాప్తు నివేదికను సంస్థాధిపతికి సమర్పించాలని చెప్పారు. ఆనంతరం కార్యక్రమం చివరలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ప్రదర్శనలుగా సినాప్సిస్‌లు, వీడియోలు, డాక్యుమెంట్లు విద్యార్థులు తిలకించారు. బాలికల వసతి గృహాన్ని పరిశీలించి వసతుల కల్పన, సంక్షేమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాలను పరిశీలించి, వారితో కలిసి న్యాయమూర్తులుభోజనం చేశారు. కార్యక్రమంలో నిర్మల్ కోర్టు సూపరింటెండెంట్ పురుషోత్తం రావు, సీఐ మల్లేష్, బాసర ఎస్ఐ శ్రీనివాస్, డీన్లు నాగరాజు, విట్టల్, చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన

**పెంబి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**



పెంబి మండలంలోని బావాపూర్, సింగపూర్, రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**ముథోల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని హైదరాబాద్‌లో శనివారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కలిశారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గురించి మంత్రితో చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఆనంతరం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.





## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన
# వైద్య సదుపాయాలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
జిల్లాల కలెక్టర్లు నిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని ఇటీవల జరిపిన కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ.. గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అధికారులకు పలు సలహాలు, సూచనలు చేస్తున్నారు. అయితే కలెక్టర్ల క్షేత్రస్థాయి పర్యటనలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ భీమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి, భోజన మెనూ వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహశీల్దార్ సతీష్ కుమార్‌తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రక్షాబంధన్ వారోత్సవాలు

**నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు రక్షాబంధన్ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు శశికాంత్ పేర్కొన్నారు. వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను నిర్మల్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సుమారు లక్ష కరపత్రాలను పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ, కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలన్నారు. నేటి సమాజంలో యువత చెడుదారిలో నడుస్తున్న తరుణంలో వారిలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి యువత అనుసరించాలన్నారు. అదే విధంగా హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. రక్షాబంధన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన శేట్ పల్లి అరుణ్ శర్మను ఆయన అభినందించారు. ఇందులో సాధ ఆనంద్, కత్రోజ్ అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాకు వారం పాటు అంతరాయం
### బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్




**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీకి అడ ప్రాజెక్టు నుంచి సరఫరావుతున్న తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అడ ప్రాజెక్టులో చెత్త పేరుకుపోయిన నీటి సరఫరాకి అవరోధంగా మారిందని తెలిపారు. ఆసిఫాబాద్ అడా ప్రాజెక్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నది ఇన్టేక్ వద్ద భారీ మొత్తంలో చెత్త పేరుకుపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా రాబోయే ఒక వారం రోజుల పాటు నీటి సరఫరా సక్రమంగా ఉండదని వెల్లడించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.

## మాభూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారం కోసం లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమై ఈ నెల 6న డాక్టర్ విశారదన్ మహారాజ్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ఐబి చౌరస్తాలో శనివారం మాభూమి రథయాత్ర కరపత్రాలను మంచిర్యాల జిల్లా బీసీ, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ యాత్రకు జిల్లా ప్రజలు, నాయకులు, అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు సంపూర్ణ భాగస్వాములు కావాలని వారు కోరారు. భవన నిర్మాణ సంగం ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఆవిర్భావ సభకు బహుజన మేధావులు, విద్యావంతులు, కార్మికులు, కర్షకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం, జిల్లా నాయకులు జంగ పెల్లి రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్ళపెల్లి చంద్రశేఖర్, గుడిసెల సురేందర్, జనం పెల్లి వెంకటేష్, జాతీయబీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు గజ్జెల్లి వెంకన్న,శాఖపురి భీమ్సేన్, బిక్షపతి, చంద్రమౌళి, అశోక్, గుండా రాయమల్లు, వేముల అశోక్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్ పాల్గొన్నారు.



## తల్లిపాలు శిశువుకు
# అమృతతుల్యం

**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని అరకాల వాడ-2 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ చందన తల్లిపాల ఉపయోగాలు, శిశువుల ఆరోగ్యానికి అందివచ్చే పోషక విలువలపై అవగాహన కల్పించారు. తల్లి పాల ప్రాధాన్యతను వివరిస్తూ, గర్భిణీలకు సరైన పోషణ, తినుబండారాలపై సూచనలు అందించారు. ఈ నెల ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జరుపుకోవడం జరుగుతుందన్నారు. అశోక్ రోడ్ 3 అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ చందన తల్లిపాల విశిష్టతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఈ వారోత్సవాల ద్వారా గ్రామ స్థాయిలో తల్లి పాలపై అవగాహన పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ లు సురేఖ, భాగ్య లక్ష్మి, ఏఎన్ఎంలు సరిత, స్వప్న, సహాయకురాలు గౌరి, అనిత, తల్లులు, గర్భిణీలు, ఏఎల్ఎంసి కమిటీ మెంబర్స్, పిల్లలు పాల్గొన్నారు.

## 5 నుంచి సదరం క్యాంపులు

**నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సర్టిఫికెట్ల పంపిణీ కోసం ఈ నెల ఐదు నుంచి సదరన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆన్లైన్‌లో పేరు నమోదు చేసిన వారు ఈనెల ఐదు నుంచి వచ్చే నెల ఆరు వరకు నిర్మల్ ఏరియా ఆసుపత్రిలో వివిధ వైద్య పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో ఆర్థోపెడిక్ చెవిటి మూగ మానసిక దివ్యాంగుల క్యాంపులు ఉంటాయని ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# నార్నూర్ మండలంలో అడవి పందుల బెడద



**నార్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
మండలంలో అడవి పందుల బెడద రోజు రోజుకు పెరిగిపోతుంది. విత్తనాలు మొలకెత్తిన దశలోనే పందులు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఆరుగాలం సేద్యం చేసి, లక్షల పెట్టుబడి పెట్టి పండిస్తున్న అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. విత్తనం నాటిన నుంచి పంట చేతికొచ్చే వరకు అడవి పందులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాలలో అడవి పందులు రాత్రి, పగలు పంట పొలాల్లో తిరుగుతూ పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వానాకాలం

### పంటల ధ్వంసంతో నష్టపోతున్న అన్నదాతలు

సీజన్ కావడంతో రైతులు ఎక్కువ శాతం పత్తి, కంది, పెసర, మినుము, బబ్బెర, మక్కా, వివిధ పంటలను సాగు చేస్తుంటారు. అడవి పందులు మొలకదశలోన పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంటలను ఎలా కాపాడుకోవాలంటూ రైతులు ఆందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి అడవిపందుల బెడద నుంచి పంటలను కాపాడుతూ రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. నిత్యం ఏదో ఒక చోట రైతులపై కూడా అడవి పందులు దాడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



# ఖానాపూర్ బంద్ విజయవంతం

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన సమితి నాయకుల అరెస్టు

**ఖానాపూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ స్థానిక ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన సమితి పిలుపునిచ్చిన ఖానాపూర్ బంద్ శనివారం విజయవంతమైంది. స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు, స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. కాగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, బందు విజయవంతం అవడంతో ప్రజల మనోభావాలను ఖానాపూర్ ఎమ్మెల్యే గ్రహించి పాఠశాల నిర్మాణం ఖానాపూర్‌లోనే చేపట్టాలని, లేదంటే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని ప్రయత్నించగా పోలీసులు సీఐ అజయ్ బాబు ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. ఇంటిగ్రే టెడ్ పాఠశాల సాధన సమితి నాయకులు రామయ్య, లక్ష్మణరావు, గంగారావు, శ్రీనివాస్, ప్రణయ్, గజేందర్, నారాయణ ఉన్నారు.

---

### నేరాల నియంత్రణలో

# సీసీ కెమెరాలు కీలకమైనవి

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల



**నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ జానకి షర్మిల శనివారం ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని కాలనీ వాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసులతో పాటు శ్రీనగర్ కాలనీ అభివృద్ధి కమిటీ నిర్వాకులు భాను కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మల్ కవికి సన్మానం

**నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలో చెందిన ప్రముఖ కవి రచయిత సంస్కృత భాషా పండితులు వెంకట్‌కు జాతీయ స్థాయిలో శతవదాన సన్మానం జరిగినట్టు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి జిల్లాలో జాతీయ కవుల సమ్మేళనం నిర్వహించగా నిర్వాకులు వెంకట్ సేవలకు గుర్తింపుగా ఈ సన్మానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. సన్మానం అందుకున్న వెంకట్‌కు నిర్మల్ జిల్లా కవులు, కళాకారులు ఆయనకు అభినందనలు తెలిపారు.



---

# ప్రభుత్వ ఆస్పత్రిని 30 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని 30 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ అన్నారు. శనివారం జన్నారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ .. జన్నారం ప్రాథమి ఆరోగ్య కేంద్రని ఆరు పడకల నుంచి 30 పడకల హాస్పిటల్ గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జన్నారం మండలం చుట్టుపక్కల అనేకమైనటువంటి ఆదివాసి గూడెం, పేదలు టైగర్ జోన్ కవ్వాల్ ఏరియాతో వెనుకబడ్డ ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న పేదలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. ఆదివాసి మహిళలు దళితులు రక్తహీనత టిబి, లివర్, కిడ్నీ జబ్బులతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కిడ్నీ, లివర్ సంబంధించి వీటి కూడా పరీక్షలు చేసే విధంగా ఇక్కడ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచ్చారు.



ఆయుర్వేద హాస్పిటల్ కూడా జన్నారంలో ఉన్నదని దీనికి సంబంధించి రెండు నెలలుగా ప్రత్యేక డాక్టర్ లేకపోవడం రోగులు అందరు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని, ఆయుర్వేద డాక్టర్ వెంటనే నియమించాలి, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరపు అశోక్, మండల కార్యవర్గ సభ్యులు, కే బుచ్చయ్య, మంగిడి జయ, గుడ్ల రాజన్న, ప్రమీల, పత్రం రవి కుమార్, అంబటి లక్ష్మణ్, ఎస్.కె అబ్దుల్లా, తుడుస్సం గంగు పాల్గొన్నారు.

---

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి





## డీఎంహెచ్‌వో హరీష్ రాజ్ - మామిడిగూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు

**కాసిపేట, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో అపరిశుభ్ర వాతావరణం వల్ల వచ్చే వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ సూచించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని మామిడిగూడెంలో ఆయన పర్యటించారు. గ్రామంలో తిరిగి పరిసరాలను పరిశీలించారు. జ్వరాలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వారం డెంగ్యు కేసు నమోదు కోలుకున్నారని, మరొకరు డెంగ్యూ అనుమానం చికిత్స అందించగా వారు సైతం కోలుకున్నారని స్థానిక సిబ్బంది వివరించారు. గ్రామంలో వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని డీఎంహెచ్ వో గ్రామస్థులకు సూచించారు. వైద్య అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ వో సుధాకర్ నాయక్ , డీఈఎంవో వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెచ్ఈవో చంద్రశేఖర్, హెచ్ఏ నారాయణ ఉన్నారు.

---



### చిన్నారుల ఆరోగ్య భద్రతకు

# తల్లిపాలు పునాదిలాంటివి

**కుభీర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

చిన్నారుల ఆరోగ్య భద్రతకు తల్లిపాలు పునాదిలాంటివని గొడ్సరా పల్లె దవఖాన వైద్యుడు ప్యాట ప్రణయ్ అన్నారు. మండలంలోని చొండి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణిలు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. తల్లిపాలే కాకుండా ముర్రుపాల విషయంలో కూడా తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. శిశువుల ఆరోగ్య సమతుల్యతలో తల్లిపాలు ఎంతో ప్రాధాన్యమైనవని అన్నారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు, పండ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణ, అంగన్వాడీ టీచర్లు సరిత, గంగామణి, ఏఎన్ఎం శోభ,ఆశా కార్యకర్త కవిత, తదితరులున్నారు.

### చట్టాలకు విరుద్ధంగా భవనాల

# నిర్మాణాలు నిలిపివేయాలి

**నార్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను నిలిపివేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి అర్కా గోవింద్ డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి కుమ్ర మోతిరాంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజ నేతరులు ఎలాంటి అనుమతులు లేకుండా భవనాలను నిర్మిస్తున్నా కనీసం అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. భవనాల పనులను నిలిపివేయాలని, నోటీసులు జారీ చేయాలని కోరారు. లేనిపక్షంలో సంబంధిత శాఖ అధికారులపై న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్ర జైతు, సెడ్మాకి వినోద్, గంగారం, తిరుపతి ఉన్నారు.



---

### 500 గ్రాముల బరువుతో శిశువు జననం..

# ప్రాణాలు కాపాడేందులకు వైద్యుల విశ్వప్రయత్నం

**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

కేవలం 500 గ్రాముల బరువుతో అంటే అర కిలో బరువుతో పుట్టిన శిశువు ప్రాణాలను కాపాడేందుకు రిమ్స్ డాక్టర్లు విశ్వప్రయత్నం చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి ఆ పసిబిడ్డకు చికిత్స అందిస్తూ.. ఊపిరి పోసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఓ గర్భిణికి ఆరు నెలలు. అయితే ఆమె బుధవారం మధ్యాహ్నం రిమ్స్ ఆస్పత్రిలో చేరి ప్రసవమైంది. కేవలం అర కిలో బరువున్న ఆడశిశువుకు జన్మనిచ్చింది. పసికందు బరువు 500 గ్రాములు మాత్రమే ఉండడంతో.. స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్‌లో చేర్చారు. ఇక డాక్టర్ అనంత్‌రాం ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఆ ఆడశిశువుకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. అతి తక్కువ బరువుతో ముందస్తుగా జన్మించిన శిశువులు బతకడం అరుదని వైద్యులు పేర్కొన్నారు. శిశువు ఇప్పటి వరకు బతికి ఉండడం అదృష్టమన్నారు. పాప ప్రాణాలను నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు.





## భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలి

### సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగాధర్

**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ పేరిట జన్నారం మండల కేంద్రానికి వచ్చే భారీ వాహనాల రాకపోకలపై అటవీశాఖ అధికారులు నిషేధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని, భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలని జన్నారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరావాదిక దీక్ష చేస్తున్న వారికి మద్దతు పలికారు. వాహనాలు అనుమతించాలని కోరారు కార్యక్రమంలో, జన్నారం సర్పంచ్ గంగాధర్ గౌడ్, గోపాల్ రెడ్డి, పేరం శ్రీనివాస్ రాజన్న, సంతోష్ నాయక్, భూమాచారి బద్రీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పీఎం వీడియో కాన్ఫరెన్స్

## వీక్షించిన రైతులు



**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
మోడీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ను జన్నారం మండలంలోని పలు గ్రామాల రైతులు వీక్షించారు. రైతుల ప్రయోజనం కోసం కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం నిధులు విడుదల సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పొన్కల్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు, రైతులు ప్రసంగాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మినారాయణ, ఏడీఏ అనిత, ఏవో సంగీత, ఏఈవోలు, అక్రమ్, త్రిసంధ్య దివ్య వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

### ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన

## రత్నం మోహన్ దాస్

**బెజ్జూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
దివ్య జ్యోతి మండల సమైక్య కార్యాలయంలో బెజ్జూర్ నూతన ఏపీఎంగా రత్నం మోహన్‌దాస్ శనివారం బాధ్యతలు చేపట్టిన స్వీకరించారు ఇంతకుముందు జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో విధులు నిర్వహించి బదిలీపై బెజ్జూరు మండలం రావడం జరిగింది. ఇక్కడ విధులు నిర్వహించిన ఏపీ ఎం మోహన్ లాల్ చింతలమానపల్లికి బదిలీ కావడం జరిగింది. మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి కార్యదర్శి రజిత సమక్షంలో జాయిన్ కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపిఎం రత్నం మోహన్ దాస్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది, సీసీలు వివోఏలు పెద్దల సంతోష్, శంకర్, సురేష్. మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : సీఐ సంతోష్‌కుమార్

**చింతలమానేపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సీఐ సంతోష్‌కుమార్ సూచించారు. చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్పీ కాంతిలాల్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో 'బాలికల భద్రత, విద్య వల్ల జీవిత విజయం' అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని, క్రమశిక్షణతో మెలగాలని, శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించాలని సూచించారు. బాలికలకు ఇతర కారణాల వల్ల ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పాఠశాల ఉపాధ్యా యులకు లేదా తల్లిదండ్రులకు తెలిపాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు స్వప్న, రజిని, దినేష్ తదితరులు పాల్గొన్నారు. కెరమెరి మండలంలోని మోడి కేజీబీవీలో షీ టీం ఆధ్వర్యంలో మహిళ ల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా షీ టీం ఇన్‌చార్జి సునీత విద్యార్థినులకు భద్రత చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్‌టిజింగ్, సైబర్ క్రైం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712670564(ఆసిఫాబాద్), 8712670565 (కాగజ్‌నగర్) సంప్రదించాలని సూచించారు.



## ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అడిషనల్ చీఫ్ వార్డెన్‌ల నియామకం

**ముథోల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
ఆర్జీయూకేటీ బాసర క్యాంపస్‌లో విద్యార్థినులకు మరింత మెరుగైన పర్యవేక్షణ, భద్రత, శ్రేయస్సు కల్పించేందుకు అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్‌లను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆర్జీయూకేటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మురళిదర్షన్ శనివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. పియుసి గర్ల్స్ విభాగానికి డాక్టర్ సుజాత, ఇంజనీరింగ్ గర్ల్స్ విభాగానికి శ్రీవిద్యలను అడిషనల్ మహిళా చీఫ్ వార్డెన్లుగా నియమించమని పేర్కొన్నారు. విద్యార్థినుల పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అవుతుందని,వార్డెన్ల సహకారంతో హాస్టళ్ల నిర్వహణలోనాణ్యతను పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



### వేతనాలు చెల్లించాలని విధులు

## బహిష్కరించిన ఉద్యోగులు

**నార్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
చెల్లించాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులను బహిష్కరించి ప్రిన్సిపాల్ ప్రశాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆడే మహేందర్, సుద్దోధన్, సాయినాథ్, లాలూజి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని, గత ఐదు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. వేతనాలు రాకపోవడంతోనే విధులను బహిష్కరిస్తున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



### రాష్ట్ర గనులు, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ఆవరణలో శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని తద్వారా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కలను విరివిగా నాటడం మూలంగా వాతావరణ కాలుష్యం అరికట్టవచ్చని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. నాటిన మొక్కలు ప్రతీ ఒక్కరు సంరక్షించాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోరుతూ యూత్ కాంగ్రెస్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు.

## డిప్యూటీ డిఎంహెచ్‌ఓకు సన్మానం



**ముథోల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ గడపాలే ఆకాశ్‌ను శనివారం ముథోల్ గ్రామస్తులు శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మతిన్, బీసీ సంఘం మాజీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, మాజీ కోశాధికారి మేత్రి సాయినాథ్, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్, స్థానికులు లక్ష్మన్న, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీలలోజిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయం



### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**
జూలై 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు హైదరాబాద్ లోని షేక్ పేటలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు బి. అనురాగ్ -బంగారు పతకం, ఎం. అశ్వద్ -వెండి పతకం, బి. రుత్విక్ కుమార్, జి. శ్రీనాథ్ లు కాంస్య పతకాలు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ లోని నోయిడా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బి. అనురాగ్, రాష్ట్ర టీమ్ కోచ్ గా ఎంపికైన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ సిహెచ్.రాజేష్ లు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలి

**ముథోల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ప్రభుత్వం తక్షణమే పెద్దమ్మ ఆలయాన్ని నిర్మించాలని ముథోల్ గ్రామ బిజేపి యువ నాయకుడు లడ్డు పోతన్న శనివారం ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. కావాలని ఆలయాన్ని ప్రభుత్వ అధికారులు తీసివేయడం దారుణం అని అన్నారు. ప్రజల మనోభావాలను ప్రభుత్వం దెబ్బ తీయటం సరికాదని అన్నారు. వెంటనే పెద్దమ్మ ఆలయాన్ని ప్రభుత్వం పునర్ నిర్మాణం చేప్పట్టాలని కోరారు.

# తెలంగాణ కోసం మంత్రి పదవిని వదులుకున్నా



## కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీల ఎంపీలను కలుపుకుని ఉద్యమించామని, అప్పుడు తనకు కేంద్ర మంత్రి పదవి దక్కే అవకాశం వచ్చినా తెలంగాణ కోసం వదులుకున్నానని రాష్ట్ర గనులు, భూగర్భ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం రాత్రి పెద్దపల్లిలో నిర్వహించిన ఆత్మీయ పౌర సన్మానంలో పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి కాకా వెంకటస్వామి ద్వారా ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. విశాఖ ట్రస్టు ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని 2 వేల ప్రభుత్వ పాఠశాలల్లో బోరింగులు వేసి ఫర్నీచర్ ఇచ్చామన్నారు. కాకా చేసిన పోరాటం వల్ల తనకు సింగరేణి నుంచి పింఛన్ వస్తున్నదని ఓ గని కార్మికుడు గుర్తు చేసిన విషయాన్ని తెలిపారు. కాకా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రేషన్ షాపులను తీసుక వచ్చారని, తాను మంత్రిగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 300 మంది ఆత్మ బలిదానం చేసు కుంటే ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఇచ్చామన్నారు. ఎంపీగా నియోజక వర్గంలో 700 కోట్లతో తాగునీటి పథకాలు తీసు క వచ్చి, రోడ్డు నిర్మాణ పనులు చేయించానని చెప్పారు. నష్టాలతో ఎఫ్‌సీఐ మూతపడడంతో 5 వేల మంది ఉద్యోగులు, కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. దానిని తెరిపించేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో మాట్లాడి 10 వేల కోట్ల రుణ మాఫీ చేయించి తిరిగి నెలకొల్పేలా చేశామన్నారు. ఇసుక, మినరల్ మాఫియాను అరికడుతున్నామని, తక్కువ ధరకు ప్రజలకు ఇసుక లభించేలా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా కృషి చేస్తు న్నామన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు భరోసా, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, తదితర పథకాలను అమలు చేసిందన్నారు. పార్లమెంట్‌లో గళం ఎత్తి సింగరేణి కార్మికుల కోసం 140 కోట్ల పింఛన్, పెద్దపల్లి, మంచిర్యాలలో పలు రైళ్ల హాల్టింగ్ కోసం వంశీకృష్ణ కృషి చేశారని అన్నారు. మమ్మల్ని ప్రోత్సహిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.



### తల్లిపాలతో రోగ
## నిరోధకశక్తి పెరుగుతుంది

ఆసిఫాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవని, తల్లిపాలతో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పెంటుబాయి అన్నారు. తల్లిపాల వారోత్సవా ల్లో భాగంగా శనివారం న్యూరాజంపేటలోని అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, అంగన్‌వాడీ టీచర్ వనిత, సునీత పాల్గొన్నారు. ముర్రుపాలతో బిడ్డకు సురక్షా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె కళావతి తెలిపారు. శనివారం కొండపల్లిలో ఏర్పా టు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ముర్రుపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుం దన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మమత, పద్మ, రాజేశ్వరి సంతోషి, సుజాత, తారా తదితరులు పాల్గొన్నారు. జైనూర్ మండలంలో.. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం శ్రేయస్కరమని జైనూర్ ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర అన్నారు. మండలంలోని గౌరి అంగన్ వాడీ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మా ట్లాడారు. అంగన్‌వాడీలు విమల, సూపర్‌వైజర్ సోంబాయి ఉన్నారు.

### వసతులు కల్పించాలని
## అధికారులకు వినతి



బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణం 24వ వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తీలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో తగిన వసతులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డిఓ హరికృష్ణ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. సరిపడా నిధులు మంజూరు చేసి విద్యార్థులకు తగిన వసతులను నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్, నాయకులు రాజేష్, చంద్రశేఖర్, ధర్మేందర్, ఐలయ్య పాల్గొన్నారు.

### రేషన్ కార్డులను
## సద్వినియోగం చేసుకోవాలి

తిర్యాణి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ దేవిడ్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు రేషన్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 508 నూతనకార్డులు మంజూరు కాగా, 390 మందికి మార్పులు, చేర్పులు చేశామని తెలిపారు. కార్డుల ద్వారా అర్హులైన వారందరికి సన్న బియ్యం అందజే స్తామన్నారు. రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్యామనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాసమస్యలు పరిష్కారమ వుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్, డీఎస్‌వో జాదేవ్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.త

## రైతులను వేధించడం మానుకోవాలి

ఖానాపూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
అటవీ శాఖ అధికారులు రైతులను వేధించడం మానుకోవాలని సిపిఐఎం నాయకులు దుర్గం నూతన్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో బోసు భూమన్న అనే రైతు గత 40 సంవత్సరాలుగా పోడు చేసుకుంటున్న ఐదు ఎకరాల భూమిని అటవీశాఖ అధికారులు అక్రమంగా స్వాధీనం చేసుకుని రైతును వేధించడం అన్యాయమని, ఒక రైతునే టార్గెట్ చేసుకొని ఆ భూమిలో మొక్కలు నాటించి చుట్టూ సీసీ కెమెరాలు పెట్టి కక్ష సాధింపు చర్యలు చేయడం సరికాదని వెంటనే అటవీ అధికారులు కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. శనివారం స్థానిక అటవీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి నరసయ్య పాల్గొన్నారు.





### ఉచిత కుట్టు శిక్షణను
## సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి కింద మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఈ నెల 13న ప్రారంభిస్తున్నట్లు యాజమాన్యం ఒక ప్రకటన తెలిపారు. ఈ శిక్షణ నిపుణులతో 45 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్‌లోని ప్రాంగణంలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు పోస్టర్‌లోని కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు 9866257509- సుశీల 8374727709-శివకుమార్ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తుందని జె.కె. పేపర్ లిమిటెడ్ సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించాలి



## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
## లబ్ధిదారులకు రేషన్ కార్డుల అందజేత

రెబ్బెన, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం రేషన్‌కార్డులు అందించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పేర్కొన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో, రెబ్బెన రైతు వేదికలో అదనపు కలెక్టర్ దేవిడ్‌తో కలిసి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డు లను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అమా యక ప్రజలకు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకో వడం తెలియక అనేక మంది నిరుపేదలు నేటికీ దరఖాస్తులు చేసుకోలేదన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్‌కా ర్డులు అందించేలా అధికారులు చూడాలన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు పొందిన లబ్ధిదారులకు వచ్చే నెల నుంచి బియ్యం అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సంక్షేమ పథకా నికి రేషన్‌కార్డులు తప్పనిసరని ప్రజలు సద్వినియో గం చేసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ దేవిడ్ మాట్లాడుతూ వాంకిడి మండలంలో మొత్తం 1,892 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని దీమా కల్పించారు. ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తోందని ప్రజలు సన్న బియ్యంను విక్రయించకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరే పెంట య్య, తహసీల్దార్ కవిత పాల్గొన్నారు.

# 'జనహిత పాదయాత్ర'ను విజయవంతం చేయాలి

జైనూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో చేపడుతున్న 'జనహిత పాదయాత్ర' ఆదివారం ఖానాపూర్లో జరగనుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా పలు పథకాలు, గ్యారంటీ హామీలను నెరవేరుస్తున్నారని చెప్పారు. పాదయాత్రలో భాగంగా లబ్ధిదారులను కలవడంతో పాటు సమస్యలను తెలుసుకోనున్నారని వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఖానాపూర్ మండలం బాదనకుర్తి వద్ద పాదయాత్ర ప్రారంభం కానుందన్నారు. సుర్జాపూర్, మస్కాపూర్ గ్రామాలు, ఖానాపూర్ పట్టణంలోని పలు కాలనీల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు పాదయాత్ర కొనసాగుతుందని, అనంతరం చేపట్టనున్న సభలో ప్రసంగించనున్నారని తెలిపారు. 4న ఉదయం 7- 9 గంటల వరకు శ్రమదానం, 11 గంటల నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల ముఖ్యనేతలతో సమీక్ష నిర్వహించనున్నారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పటిష్టతపై మార్గనిర్దేశం చేయనున్నారని అన్నారు.

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



# కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్



**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

బీసీ లందరూ తిరగబడుతున్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. శనివారంహైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ని కట్టబెట్టడానికి బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే హైదరాబాదులో ముస్లిం కార్పొరేటర్ ల సంఖ్య పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ముస్లింలు లేనటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్నాడు ఎంబీసీ పేరుతో బీసీలను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈనాడు కాంగ్రెస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మరో మారు మోసగిస్తుందన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే మంత్రివర్గంలో బీసీ మంత్రి వర్గం శాతాన్ని ఎందుకు భర్తీ చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసేంతవరకు బిజెపి కాంగ్రెస్ ని వెంటాడుతూనే ఉంటుందన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఊరూరా ప్రచారం చేసి ఎండగట్టాలని నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహంలో నియోజకవర్గంలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్, మందమర్రి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోయే విధి విధానాల గురించి తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా చేసిందేమీ లేదని, వారి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర నిన్చార్జి డా. రాజారమేశ్, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.



## శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరం



### ఉట్నూర్ సి.డి.పి.ఓ. మాస ఉమాదేవి

**ఉట్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

శిశువులకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని ఉట్నూర్ సిడిపిఓ మాస ఉమాదేవి అన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని ఎం.ఆర్.ఓ. కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, గ్రామ పోషణ ఆరోగ్య దినం కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసి పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని, ప్రసవానికి ముందు నుండి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవం అయిన అరగంట నుండి గంటలోపు మొదటగా వచ్చే ముర్రు పాలు పిల్లలకు ఇవ్వాలని తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రసవానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, బిడ్డకు పాలు పట్టే విధానాలు మహిళలకు వివరించడం జరిగిందని, పిల్లలకు సరిపడా పాలు రావడం కొరకు బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం పై వివరించడం జరిగిందని తెలిపారు. తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలు, లాభాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. బిడ్డల సంక్షేమం కొరకు పాటించవలసిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. హెల్త్ సూపర్వైజర్ జయశీల, ఆరో గ్య కార్యకర్త గౌడని బాయి, సెక్టార్ సూపర్వైజర్ మంజులత పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను విధానం రద్దు చేయాలి

**కోటపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత ఫెన్షన్ విదానం అమలు చేయాలని పీఆర్టీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్ డిమాండ్ చేశారు. కోటపల్లి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వం నిర్వహించిన అనంతరం కొట్టె శంకర్ మాట్లాడారు. 40 సంవత్సరాల పాటు పని చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఫెన్షన్ లేకపోతే ఏ విదంగా జీవనం కొనసాగిస్తారని ప్రశ్నించారు. పీఆర్టీయూ సీపీఎస్ రద్దు కోసం 20 ఏళ్ళుగా పోరాటం చేస్తుందని, సీపీఎస్ రద్దు చేసి పాత ఫెన్షన్ విధానం పునరుద్ధరణ జరిగే వరకు పీఆర్టీయూ పోరాటం ఆపదని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో నిర్వహించే మహాధర్నాకు పెద్ద సంఖ్యలో



ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, పీఆర్టీయూ రాష్ట్ర ఆసోసియేట్ అధ్యక్షులు బిల్ల తిరుపతయ్య, మండల ప్రదాన కార్యదర్శి కోమట్ల బాపు, ఉపాధ్యక్షులు వారణాసి నాగేందర్, ఉపాధ్యాయులు చంద్రయ్య, కరీం, శ్రీదేవి, సంతోష్, శ్రీనివాస్, గంగాధర్, వరలక్ష్మీ పాల్గొన్నారు.



## ఘనంగా కోటి పార్థివ లింగార్చన మహోత్సవం

**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

జన్నారం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం కన్వీనర్ ద్యావరశెట్టి రజిత మహిళా బృందం సహకారముతో మండల కేంద్రంలోని జక్కు లచ్చవ్వ బుచ్చయ్య ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కోటి పార్థివ లింగార్చన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా దీపారాధన, కలశస్థాపన , గణపతి, గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన, మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన, పుష్పార్చన, బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజలు చేశారు. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ కరకమలములచే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని, కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళలు 99483 32032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మ తెలిపినారు. కోటి పార్థివలింగార్చన నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మీ సౌభాగ్యవతి ద్యావరశెట్టి రజిత మాట్లాడుతూ శ్రావణమాసం శివార్చన పార్థివ లింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి వివరిస్తూ.. సుమారు 80 ఆర్య వైశ్య కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పినారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జక్కు భూమేష్,గోపాల కృష్ణ,మల్యాల కిరణ్, ద్యావరశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల రక్షణ కోసం న్యాయ పోరాటాలు జరగాలి

### పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ



**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

దేశ ప్రజల రక్షణ కోసం న్యాయపోరాటాలు జరగాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారంరోజు ఆయనఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో ఏఐసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న వక్కీలూ, లీగల్ ఎక్స్పర్ట్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ,"దేశ ప్రజల హక్కుల రక్షణ కోసం న్యాయ పోరాటాలు జరగాలి. అందుకోసమే లీగల్ సెల్ పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన న్యాయవాదుల్ని ముందుకు తీసుకువెళుతోంది," అని తెలిపారు. న్యాయ వ్యవస్థ పటిష్టత, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

## భూభారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**కన్నెపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రైతుల నుండి వచ్చిన భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాహాశీల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పలు రికార్డు లను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడు తూ భూభారతి లో వచ్చిన దరఖాస్తులకు నోటీసులు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు కార్యాలయ ఆవరణలోని రికార్డు గదిని పరిశీలించారు తాహాశీల్దార్ కార్యాలయా నికి వచ్చిన దరఖాస్తుదారులతో ఆయన మాట్లాడారు.పట్టాదారు పాసు బుక్ కూడా ఇచ్చిం దని మా భూమి రికార్డుల నుండి తొలగించారని తమకు న్యాయం చేయాలని దర ఖాస్తుదాడు తెలపడంతో రికార్డులను పరిశీలించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి అమ్మిన వ్యక్తికి నోటీసులు జారిచేసి సమస్యను పరిష్కరించండి అని తాహాశీల్దార్‌కు సూచించారు.



# నేడు మీనాక్షి నటరాజన్ పాదయాత్ర

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు హాజరుకానున్న ముఖ్యనేతలు
- పాదయాత్రకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు
- పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నాయకులు, శ్రేణులు
- బాదన్‌కుర్తి వద్ద నేతలకు ఘన స్వాగతం
- పార్టీ కార్యకర్తలతో సమావేశం.. శ్రమదానం

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపటనున్న జనహిత పాదయాత్ర ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం బాదన్‌కుర్తి నుండి ప్రారంభకానుంది. పాదయాత్రకు పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం బాదన్‌కుర్తి వద్ద హైదరాబాద్ నుంచి వచ్చే ముఖ్య నేతలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులతో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇప్పటి ఆయన పాదయాత్రకు సబంధించి స్థానిక నేతలతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు నేడు ఆదివారం మీనాక్షి నటరాజన్ చేపడుతున్న పాదయాత్ర బాదన్‌కుర్తి నుంచి ప్రారంభంకాన్నుది. పాదయాత్రలో ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్యనేతలు, నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకులు హాజరుకానున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన వెడ్మ బొజ్జు పటేల్...**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పర్యటన ఏర్పాట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమీక్షించారు. శనివారం స్థానిక నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న, వైస్ చైర్మన్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, అంకం రాజేందర్ తదితరులతో కలిసి మండలంలోని పర్యటన స్థలాలను పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లను చేశారు. రూట్ మ్యాప్‌పై సీఐ అజయ్ కుమార్‌లతో చర్చించారు.



**నేడు జిల్లాకు ఇంచార్జ్ మంత్రి రాక...**

జిల్లా ఇంచార్జ్ మంత్రిజూపల్లి కృష్ణారావు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నట్లు డిసిసి అధ్యక్షులు శ్రీహరిరావు తెలిపారు. నాలుగు గంటలకు ఖానాపూర్‌కు చేరుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొంటారన్నారు.



## ఒకరి మృతికి కారణమైన వ్యక్తి రిమాండ్

నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)

మద్యం సేవించి వాహనం నడుపుతూ ఒక వ్యక్తి మృతికి కారణమైన నిందితుని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈనెల 15న, వెంకటద్రిపేట్‌కు చెందిన సల్ల అభికేష్, లింగన్న అనే యువకుడు తన స్నేహితుడితో కలిసి స్కూటీపై స్వగ్రామానికి వెళ్లుతున్న సమయంలో, బంగల్ పేటకు చెందిన బైండ్ల స్వామి ఏ అవినాష్ అనే వ్యక్తి తన పల్సర్ బైక్‌ను మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడిపి అభికేష్ స్కూటీకి ఎదురుగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో అభికేష్ తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన నిర్మల్ పట్టణ పోలీసులు, నేరస్తుడిని అరెస్టు చేసి ఈరోజు న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు ప్రజలకు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచిస్తూ. మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రక్రియ చట్టరీత్యా నేరం ఆయన అన్నారు.

## అనధికార సెలవులకు స్వస్తి

ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వ పాఠశాలల్లో అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులు ఇక దొరికిపోనున్నారు. సెలవు పెట్టకుండా కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం, వెళ్లడం జరుగుతోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల హాజరులో పారదర్శకత లోపించింది. ఈ క్రమంలో తీసుకువచ్చిన వేలిముద్రల విధానం కూడా ఫలితాలనివ్వకపోవడంతో ముఖగుర్తింపు విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ విధానంతో ఉపాధ్యాయులు సమయపాలనతో పాటు వాస్తవ సంఖ్యకు మించి విద్యార్థులను చూపిస్తూ మధ్యాహ్న భోజనంలో సాగుతున్న అక్రమాలకు ఇక అడ్డుకట్టపడినట్లేనని అనుకుంటున్నారు. ఏడాది నుంచి విద్యార్థుల హాజరును ముఖగుర్తింపు ద్వారానే అమలుచేస్తున్నారు. ఉపాధ్యాయుల హాజరును కూడా ఉదయం, సాయంత్రం వేళల్లో నూతన విధానంలో అమలుచేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో అమలుచేస్తున్నారు. అందుకోసం ఇప్పటికే ఉపాధ్యాయులు వారి ఫోన్లలో సంబంధిత యాప్‌ను రిజిస్ట్రేషన చేసుకున్నారు. ముఖగుర్తింపు ద్వారా నమోదయ్యే విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు ఆన్‌లైన్ ద్వారా స్కూల్ కాంప్లెక్స్, మండల విద్యాశాఖాధికార్యాలయం, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్ర విద్యాశాఖ




కమిషనర్ కార్యాలయానికి వెళ్లనున్నాయి. శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం) అటెండెన్స్ అమలులోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించేందుకు పాఠశాలలకు పరుగు పెట్టారు. నిర్ణీత సమయం కంటే ముందుగానే చేరుకొని ఫేషియల్ అటెండెన్స్ నమోదు వేశారు. ఉదయం 9.05 గంటలకు, సాయంత్రం 4.15 గంటలకు హాజరు వేసుకున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో సర్వర్ డౌన్ కారణంతో ఇబ్బందులకు గుర య్యారు. విద్యార్థులతో పాటు టీచర్లు తమ ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు చేసుకున్నారు. జిల్లా కేంద్రం నుంచి ఇతర ప్రాంతాల్లోని పాంశాలలకు వెళ్లేవారు ఇదివరకు బస్టాండ్, తెలంగాణ చౌక్, రాకూర్ హోటల్, తాంసి బస్టాండ్‌లో 9 నుంచి 10 గంటల వరకు కనిపించేవారు. శనివారం ఉపాధ్యాయులు ఉదయం 8 గంటలకే ఇంటి నుంచి బయల్దేరి పాఠశాలలకు చేరుకోవడం గమనార్హం. ప్రభుత్వ నిర్ణయంపై పలుఉపాధ్యాయ సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

కాగజ్‌నగర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)

కాగజ్‌నగర్ మండలం రాస్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణ ప్రాంతాల నుండి రాస్పల్లి పాఠశాలకు వస్తున్న బాలికలకు సైకిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కుమారస్వామి, లయన్స్ క్లబ్ కొత్తపేట ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ బెల్లంపల్లి అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సమాజ సేవకుడు సిద్దు దహెగాం, శ్రీకాంత్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు

ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)

వెల్నెస్ కేంద్రాల ద్వారా నాణ్యమైన వైద్యం తో పాటు మందులను అందించేలా అన్ని చర్యలు తీసుకుం టున్నట్లు ఆరోగ్యశ్రీ జీఎం డా.రాంబాబు నాయక్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ వెల్నెస్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. మందుల నిల్వలతో పాటు వైద్యుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌కు వచ్చిన రోగులతో మాట్లాడి ఇక్కడి సేవల గురించి ఆరాతీశారు. సెంటర్‌లో కొన్ని మందుల నిల్వలు లేనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా రిమ్స్ డయాలసిస్ కేంద్రాన్ని, పట్టణంలోని నక్షత్ర ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఓ శ్రీనివాస్, ఈహెచ్‌ఎస్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.



## మ్యానిపెస్టో అంశాలను అమలు చేయాలి

**బీసీ నాయకుల నిరసన ప్రదర్శన..**

మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను నెరవేరుస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 18 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం అంటే కేవలం బీసీ సమాజాన్ని మభ్యపెట్టడం అవుతుందనీ, ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హెూదాతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సివిల్ కన్స్ (ట్రాక్షన్ మెంటెనెన్స్)కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అదే విధంగా చిరు వ్యాపారులకు విద్యార్థుల ఉన్నత విద్య కోసం రూ. 10 లక్షల వరకు పూచి కత్తులేని వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, బీసీ కార్పొరేషన్లు అలాగే ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ, రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో రూ. 50 కోట్లతో కన్వెన్షన్ హాల్, ప్రెస్ క్లబ్, స్టడీ సర్కిల్, లైబ్రరీ క్యాంటీన్లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు ఏర్పాటు, ఈ ఐక్యత భవనాలలోనే బీసీ సంక్షేమ శాఖ కార్యాలయాల ఏర్పాటు చేయాలనే తదితర అనేక అంశాలను మానిఫెస్టోలో పెట్టి బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం అంటే బీసీ సమాజాన్ని మభ్యపెట్టడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా ఈ అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ఈ అంశాలను బీసీ సమాజం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందట దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న, జిల్లా కార్యదర్శి శాఖ పురం భీమసేన్, ఏదునూరు రమేష్, కీర్తి బిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, అశోక్, రాజమల్లు, అశోక్, రాజేశం, సతీష్, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.



## సమంత ఎంగేజ్మెంట్..? రింగుతో ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ వైరల్!



టాలీవుడ్ నటి సమంతకి సంబంధించి తరచూ ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటుంది. అయితే తాజాగా ఆమె ఇన్ స్టాగ్రామ్ షేర్ చేసిన ఓ ఫొటో నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఫొటోలో సామ్ తన చేతికున్న ఉంగరాన్ని చూపిస్తూ ఫొటోకు ఫోజిచ్చింది. ఇది కాస్త నెట్టింట రకరకాల ఊహాగానాలకు తెరలేపింది. ఈపిక్ చూసిన వారంతా సమంత నిశ్చితార్థం చేసుకుందా? అని కామెంట్లు పెడుతున్నారు. అయితే గత కొద్దిరోజులుగా సమంత..డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అంతేకాదు పలు ఈవెంట్లకు, సినిమా ఫంక్షన్లకు, వెకేషన్లకు వీరిద్దరూ కలిసి వెళ్లడం ఈ రూమర్లకు మరింత ఆజ్యం పోసింది. ఈ క్రమంలో సామ్ చేతికి రింగ్ పెట్టుకొని ఉన్న ఫొటోను షేర్ చేయడం ఎంగేజ్మెంట్ రూమర్లకు దారితీసింది. దీంతో వీరిద్దరూ సీక్రెట్ గా ఎంగేజ్మెంట్ చేసుకున్నారా? త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారా? అంటూ రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే రాజ్ నిడిమోరు దర్శకత్వంలో సామ్ 'ఫ్యామిలీ' సీరీస్ చేసింది. అమెజాన్ ప్రైమ్ లో విడుదలైన ఈ సీరీస్ సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఆ తరువాత సిటాడెల్: హనీ బన్నీ సీరీస్ కూడా చేశారు. ఈ ప్రాజెక్ట్స్ చేస్తున్న సమయంలోనే వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం ఏర్పడిందని వార్తలు వచ్చాయి. అయితే ఈ రూమర్ల పై ఇటు సమంత, అటు రాజ్ నిడిమోరు ఇప్పటివరకు ఏ విధంగా స్పందించలేదు. ఇటీవలే వీరిద్దరూ కలిసి ఓ వెకేషన్ వెళ్లిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. మరోవైపు సామ్ సన్నిహిత వర్గాలు మాత్రం.. వాళ్లిద్దరూ కేవలం స్నేహితులేనని చెబుతున్నారు.





## చెప్పు తెగుద్ది.. స్టేజ్ పైనే అనసూయ వార్నింగ్!

అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ యాంకర్ అనసూయ స్టేజ్ పైనే వార్నింగ్ ఇవ్వడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అయితే ఇటీవలే అనసూయ మార్కాపురంలోని ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్ కి వెళ్లగా.. అక్కడ ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనసూయ స్టేజ్ పై మాట్లాడుతుండగా.. కొందరు ఆకతాయిలు, పోకిరీలు అసభ్యకర కామెంట్లు చేయడంతో ఆమె ఫైర్ అయ్యారు. అసభ్యకర కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో చెల్లి, అమ్మ, గర్ల్ ఫ్రెండ్, భార్యను ఇలాగే ఏడిపిస్తే ఊరుకుంటారా? పెద్దవాళ్ళను ఎలా గౌరవించాలి, వారితో ఎలా మెలగాలి అనేది ఇంట్లో నేర్పలేదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే సోషల్ మీడియానూ తనపై కామెంట్లు చేసేవారికి గట్టిగా కౌంటర్లు ఇస్తుంది అనసూయ. రీసెంట్ గా తన వస్త్రాధారణ గురించి కామెంట్స్ చేయగా.. "నేను బికినీ వేసుకున్నానా , బట్టలు విప్పేసి తిరిగా అందంతా నా ఇష్టం! నా డ్రెస్సింగ్ పై కామెంట్ చేసే హక్కు మీకు లేదు" అంటూ ఇచ్చిపడేసింది. బుల్లితెరపై యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టిన.. ప్రస్తుతం వరుస సినిమా ఆఫర్లతో ఇండస్ట్రీలో బిజీగా ఉంది. రామ్ చరణ్ 'రంగస్థలం' సినిమాలో 'రంగమ్మత్త' పాత్ర అనసూయకు భారీ పాపులారిటీ తెచ్చిపెట్టింది. ఆ తర్వాత 'పుష్ప' ఫ్రాంచైజీలో 'దాక్షాయణి' క్యారెక్టర్ లో మరోసారి మెప్పించింది. ఇటీవలే హరిహరవీరమల్లు సినిమాలో కొల్లగొట్టినాదిరో పాటలో తన డాన్స్ పర్ఫార్మెన్స్ తో మెస్మరైజ్ చేసింది. తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ అవకాశాలు అందుకుంటుంది. తమిళ్లో 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' చిత్రాలు చేస్తోంది. సినిమా అవకాశాలు పెరగడంతో టీవీ షోల్లో ఎక్కువగా కనిపించడం లేదు అనసూయ. ఒకటి, రెండు షోలు, అప్పుడప్పుడు ఈవెంట్లలో సందడి చేస్తుంటుంది. జబర్దస్త్, మోడ్రన్ మహాలక్ష్మి, డ్రామా జూనియర్స్, కిర్రాక్ బాయ్స్, కిలాడీ గర్ల్స్ వంటి షోలు బుల్లితెరపై అనసూయకు బాగా పేరు తెచ్చాయి.

## 'ఓజీ ' నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'ఓజీ' నుంచి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. సెప్టెంబర్ 25న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదల చేశారు. 'OG Fire Storm' అంటూ రిలీజైన ఈ పాట పవన్ ఫ్యాన్స్ కి ఫుల్ కిక్కిచ్చేలా ఉంది. థమన్ ఎనర్జిటిక్ బీట్స్, లిరిక్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. విడుదలైన క్షణాల్లోనే సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండ్ అవుతోంది. లక్షల వ్యూస్ తో యూట్యూబ్ లో దుమ్మురేపుతోంది. థమన్ బీజీఎమ్ వింటుంటే థియేటర్లు దద్దరిల్లి పోయేలా ఉన్నాయని అంటున్నారు ఫ్యాన్స్. దీనికి తోడు తమిళ హీరో శింబు ఈ పాటను పాడడం మరో హైలైట్ గా నిలిచింది. శింబుతో పాటు నజీరుద్దీన్, భరత్‌రాజ్, దీపక్ బ్లూ ఈ పాటకు స్వరాలూ అందించారు. ఇక ఫీమేల్ వెర్షన్ సాంగ్ వచ్చేసి.. సింగర్ రాజకుమారి ఆలపించారు. గ్యాంగ్ స్టార్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని ప్రభాస్ 'సాహూ', 'రన్ రాజా రన్' ఫేమ్ సుజిత్ డైరెక్ట్ చేశాడు. డీవీవీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య నిర్మించారు. ఇందులో పవన్ కళ్యాణ్ జోడిగా యంగ్ బ్యూటీ ప్రియాంక మోహన్ నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ మెయిన్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. అర్జున్ దాస్, శ్రేయా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు మరో కీలక పాత్రల్లో నటించారు. ఇందులో పవన్ ఓజస్ గంభీర అనే పాత్రలో కనిపించబోతున్నారు. హరిహర వీరమల్లు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. దీంతో పవన్ ఫ్యాన్స్ ఆశలన్నీ 'ఓజీ' పైనే పెట్టుకున్నారు. 'ఓజీ'లో గ్యాంగ్ స్టార్ గా పవన్ పాత్ర ఎలా ఉండబోతుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' లో పవన్ కళ్యాణ్ కుమారుడు అఖీరా నందన్ క్యామియో రోల్లో కనిపించబోతున్నాడనే వార్త సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. పవన్ చిన్నప్పటి రోల్లో అఖీరా కనిపించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. కానీ, ఇప్పటివరకు దీనికి సంబంధించి చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఒకవేళ అఖీరా క్యామియో నిజమైతే పవన్ డబుల్ ధమాకా అనే చెప్పొచ్చు.



## రెండో పెళ్లికి రెడీ అవుతున్న మెగా డాటర్?

సినీ ఇండస్ట్రీలో వివిధ కారణాల వల్ల ఒంటరిగా జీవిస్తున్న వాళ్లు ఎంతో మంది ఉన్నారు. కొందరు తమ జీవిత భాగస్వామి దూరమవడం వల్ల ఒంటరిగా ఉండాల్సి వస్తే, మరికొందరు తమ పార్టనర్ నుంచి విడాకులు తీసుకుని ఒంటరి జీవితాన్ని గడుపుతూ ఉంటున్నారు. అయితే అందులో కొందరు దాన్నుంచి బయటపడి మరొకరిని పెళ్లి చేసుకుని కొత్త లైఫ్ ను స్టార్ట్ చేసి హ్యాపీగా ఉంటున్నారు.కానీ మరికొందరు మాత్రం లైఫ్ లో ఎలాంటి డెసిషన్ తీసుకోవాలో అర్థం కాక కన్ఫ్యూజ్ అవుతూ ఉంటారు. ప్రస్తుతం మెగా డాటర్ నిహారిక కూడా ఇదే పొజిషన్ లో ఉన్నారు. చైతన్య జొన్నలగడ్డను పెళ్లి చేసుకుని ఆ తర్వాత మనస్పర్థలు రావడంతో భర్త నుంచి విడాకులు తీసుకుని సింగిల్ గా ఉంటున్న నిహారిక ఇప్పుడు రెండో పెళ్లికి సిద్ధమైందని టాక్ వినిపిస్తోంది.నిహారిక పెళ్లి ఆల్రెడీ ఫిక్స్ అయిందని కొందరంటుంటే, మరికొందరు మాత్రం ఆమె ఓ వ్యక్తితో ప్రేమలో ఉందని ఎవరికి నచ్చింది వారంటున్నారు. రీసెంట్ గా నిహారిక తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు ఈ వార్తలకు ఆజ్యం పోస్తున్నాయి. నిహారిక షేర్ చేసిన ఈ ఫోటోల్లో ఆమె అచ్చు పెళ్లికూతురు లానే మెరిసిపోయారు. పట్టు చీర, దానికి సరిపోయే బంగారు ఆభరణాలు, నడుముకు వడ్డాణం, మట్టి గాజులు ధరించి ఎంతో సాంప్రదాయంగా కనిపించారు.ఈ ఫోటోలను షేర్ చేస్తూ ఈ లుక్ కేవలం ఫోటో షూట్ లో భాగం మాత్రమేనని, రియల్ లైఫ్ కు సంబంధించింది కాదని నిహారిక స్పష్టం చేసినప్పటికీ, ఆమె సెకండ్ మ్యారేజ్ గురించి వస్తున్న వార్తలు మాత్రం ఆగడం లేదు. మొదటి భర్తతో విడాకులు తీసుకున్న నిహారిక ప్రస్తుతం తన తల్లిదండ్రులతోనే ఉంటున్న విషయం తెలిసిందే. పెళ్లి తన జీవితాన్ని ఎంతగానో మార్చేసిందని, ఆ బాధను ఎవరూ పోగొట్టలేరని కూడా నిహారిక గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. మొన్నా మధ్య నిహారిక తండ్రి నాగబాబు కూడా ఆమె ఫ్యూచర్ గురించి మాట్లాడుతూ, ఆమె కచ్చితంగా మళ్లీ పెళ్లి చేసుకుని, ఆనందంగా ఉంటుందని చెప్పిన సంగతి తెలిసిందే.



# రక్షణ చర్యల వైఫల్యం తోనే గని ప్రమాదం

## యజమాన్యం తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు..గనిపై ఆందోళనలు.

**మందమర్రి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తిపై చూపెట్టిన శ్రద్ధ కార్మికుల రక్షణ చర్యలపై చూపెట్టకపోవడం మూలంగానే గని ప్రమాదం జరిగి కార్మికుడు మృతి చెందాడని కార్మిక సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి, వాసిరెడ్డి సీతా రామయ్యలు మండిపడ్డారు. ఏరియాలోని కెకె 5 గని గని ప్రమాదంలో కార్మికుడు రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందగా అధికారుల నిర్లక్ష్యం మూలంగానే గని ప్రమాదం చోటుచేసుకుందని కార్మిక సంఘాల నాయకులు శనివారం గని పై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు తుమ్మల రాజారెడ్డి, వాసిరెడ్డి సీతారామయ్యలు మాట్లాడారు. గనుల్లోని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ చర్యలు మెరుగు పరచాల్సి ఉన్నప్పటికీ యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బొగ్గు ఉత్పత్తిపైనే దృష్టి సారిస్తుందని ఫలితంగా గనుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గనిలో బొగ్గు ఉత్పత్తి మెరుగు పరిచేందుకు ఎస్డీఎల్ మిషన్ల పనిగంటలు పెంచుతున్నారే తప్ప అధునాతన ఎస్డీఎల్ మిషన్లను ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. పనిచేయని ఎస్డిఎల్ మిషన్ల ద్వారా కార్మికులతో విధులు నిర్వహించడం మూలంగానే ప్రమాదం జరిగి కార్మికుడు మృత్యువాత పడ్డాడని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గనుల్లోని పని ప్రదేశాల్లో రక్షణ చర్యలలో భాగంగా ప్రథమ చికిత్స కిట్ బాక్సులు, స్ట్రెక్చర్ అందుబాటులో ఉంచడంతో పాటు ఏరియా డిస్పెన్సరీలలో స్పెషలిస్ట్ వైద్యులను నియమించాల్సి ఉన్నప్పటికీ యజమాన్యం పట్టించుకోకుండా కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే దృష్టి సారిస్తూ కార్మికుల ప్రాణాలు బలిగొంటుందని వారు యజమాన్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గని ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు చేపట్టి రక్షణ చర్యలు మెరుగుపరిచి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ఎక్స్ గ్రేషియాతో పాటు అన్ని ప్రయోజనాలు కల్పిస్తూ కుటుంబ సభ్యుల్లో ఒకరికి సూటబుల్ ఉద్యోగం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు సలెంద్ర సత్యనారాయణ, కంది శ్రీనివాస్, సిఐటియు నాయకులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్, టీబీజీకేఎస్ నాయకులు రవీందర్, రాజశేఖర్, ఐఎన్టియుసి నాయకులు నరేందర్, మిట్ట సూర్యనారాయణలు పాల్గొన్నారు.

**గనిని సందర్శించిన మంత్రి వివేక్...**

ఇది ఇలా ఉండగా ఏరియాలోని కేకే-5 గని ప్రమాదంలో కార్మికుడు రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకొన్న మంత్రి వివేక్ ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును అధికారులు తోటి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. గనిలో రక్షణ చర్యల ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏరియా జీఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేలా చర్యలు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. సంస్థకు లాభాలే కాదు కార్మికులు ప్రాణాలు ముఖ్యమని స్పష్టం చేశారు. గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, సింగరేణి ఉన్నతాధికారులతో కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రక్షణ చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటుగా సింగరేణి సంస్థ నుంచి అన్ని బెనిఫిట్స్ త్వరగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనిలో ప్రమాదం

# బొగ్గుపెల్లలు మీద పడి కార్మికుడు మృతి

### ఎస్డీఎల్ యంత్రం మొరాయించడంతోనే ప్రమాదం





**రామకృష్ణాపూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదం జరిగి ఓ కార్మికుడు మృతి చెందాడు. మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే 5గనిలో సెకండ్ షిఫ్ట్‌లో సైడ్ రూఫ్ ఫాల్ కూలిపోయింది. దీంతో బొగ్గుపెల్లలు మీద పడి రాచపల్లి శ్రవణ్ కుమార్ (32) అనే కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శ్రవణ్ కుమార్ కోల్ మైనింగ్ మెషీన్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. బొగ్గు పెల్లలు మీద పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తోటి కార్మికులు అప్రమత్తమై రామకృష్ణాపురంలోని ఆస్పత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, శ్రవణ్ మృతి చెందాడని పలు యూనియన్లు మండిపడ్డాయి. బొగ్గు గనుల్లో సెఫ్టీ మెజర్స్ పాటించడం లేదని, కార్మికుల భద్రతను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు బావుల్లో తరుచుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, కానీ పట్టించుకునే నాథుడు లేడని ధ్వజమెత్తారు. బొగ్గు బావుల్లో తక్షణమే భద్రతా ప్రమాణాలను పెంచాలని యూనియన్ల నాయకులు డిమాండ్ చేశారు.

# నిర్లక్ష్యం వల్లే గని ప్రమాదం

### మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లనే కేకే 5 గని ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. శనివారం పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉన్న రాసపల్లి శ్రావణ్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ గనిలో సేఫ్టీ అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం,కాలం చెల్లిన యంత్రాలను వినియోగించడం వల్లే ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. ప్రమాదానికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగరేణిలో ఉత్తమమైన ప్రమాణాలతో కూడిన యంత్రాలను వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# మృతుని కుటుంబాన్ని ఓదార్చిన సుమన్

**మందమర్రి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

మందమర్రి కేకే 5 గని ప్రమాదం అధికారుల నిర్లక్ష్యం కారణంగా జరిగిందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సింగరేణి యాజమాన్యంపై మండిపడ్డారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉన్న యువ కార్మికుడు రాసపెల్లి శ్రావణ్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించి తన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రవణ్ కుమార్ చనిపోవడం చాలా బాధాకరమని కార్మికుల భద్రతను యాజమాన్యం గాలికి వదిలేసిందని ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి హెచ్చరించారు.



# మనస్థాపంతో యువతి ఆత్మహత్య

**నెన్నెల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం ఖర్జీ, జంగాలపేట, చెందిన యువతి ఉరి వేసుకొని మృతి చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. నెన్నెల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖర్జీ గ్రామానికి చెందిన అద్దరపల్లి నాగేష్ పెద్ద కుమార్తె అద్దరపల్లి మమత(19) సంవత్సరం కిందట బెల్లంపల్లి గ్రామానికి చెందిన ఖాజా అనే వ్యక్తి నుంచి ఆటోను మైలారం గ్రామానికి చెందిన మంచర్ల మల్లేష్ ద్వారా మమత కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఆ ఆటోను మమత నడుపుకుంటూ ఉంది. అయితే నెల రోజుల కిందట ఆటోను ఫైనాన్స్ వాళ్ళు వచ్చి తీసుకువెళ్లారు. ఆటో అమ్మిన వ్యక్తిని ఫైనాన్స్ వాళ్ళు బండి తీసుకొని వెళ్ళారని చెప్పింది. ఆయన ఫైనాన్స్ కట్టలేదని చెప్పాడు. తాను డబ్బులు పూర్తిగా కట్టిన బండినీ ఫైనాన్స్ వాళ్ళు తీసుకువెళ్లడంతో నెల రోజుల నుంచి ఆటోను ఎలా తెచ్చుకోవాలనీ తీవ్ర మనోవేదనకు గురైంది. ఉపాధినిచ్చే ఆటోను కోల్పోయిన బాధలో మమత ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

# రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర భోకర్‌కు చెందిన సాయినాథ్ ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ కథనం ప్రకారం. సాయినాథ్ రెండేళ్ల క్రితం మూర్ఛ వ్యాధితో కింద పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో మతిస్తిమితం కోల్పోయాడు. ఇదే క్రమంలో శనివారం ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ నుంచి పర్లి వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

# చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు

**బెల్లంపల్లి, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లికి చెందిన ఓదురుకోట పూర్ణచందర్ కు ఏడాది జైలు శిక్ష, రూ 20 లక్షల జరిమానా విధిస్తూ సివిల్ కోర్టు జడ్జి ముఖేష్ తీర్పునిచ్చినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస రావు శనివారం తెలిపారు. సతీష్‌కు అదే బస్తిలో నివాసం ఉంటున్న పూర్ణచందర్ 15 లక్షలు చెక్కు ఇచ్చాడు. బ్యాంకులో ఖాతాలో డబ్బులు లేక చెక్ బౌన్స్ అయింది.

# కొండచిలువ కలకలం



**మంచిర్యాల, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి కాలనీలో కొండచిలువ సంచారం కలకలం రేపింది. శనివారం సింగరేణి క్వార్టర్ లోకి రావడాన్ని సింగరేణి కార్మికుడు గమనించారు. అనంతరం స్నేక్ సొసైటీ సభ్యులు రాజేందర్‌కు సమాచారం అందించడంతో ఆయన అక్కడి చేరుకొని 15 అడుగుల కొండచిలువను పట్టుకున్నారు. అనంతరం అడవి ప్రాంతంలో వదిలేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**జన్నారం, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ధర్మారం రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డారు. శనివారం రాత్రి ధర్మారం రోడ్డులో ఉన్న ఇందిరా మా రెడ్డి ఫామ్స్ దగ్గర యాక్సిడెంట్ జరిగి ఒక వ్యక్తి రోడ్డు పక్కన పడి ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని వివరాలు పూర్తి తెలియాల్సి ఉంది.





దోస్తులకు రోజులుంటాయా..? పలకరించనిదే పొద్దుగూకని ప్రాణస్నేహానికి ఒక్క స్నేహితుల రోజెంతో ఆనందాన్నిస్తుంది? భుజంమీద చెయ్యేసి సకల బిడియాలను పారదోలే దోస్తానాకు ఎన్నో రుచులు! ప్రపంచమంతా నీకు ఎదురు నిలిచినప్పుడు నీ పక్కన ఉండేవాడే స్నేహితుడు.. కులం, మతం, ఆడా,మగా, వయసు తేడా ఏదీ గిరిగీయలేనిది కదా స్నేహం. ఎన్ని సినీగీతాలు పాడుకున్నా, స్నేహగీతిక మాధుర్యాన్ని అచ్చులోకి మలచగలమా? కొన్ని పంచుకున్న నవ్వులు, 'కాకెంగిలి' ఆనందాలు, కలగలసిన కన్నీళ్లు, వెన్నుతట్టిన చేతులు, గుండెకవాటాలు తెరచి చదివిన భావోద్వేగాలు, ఆపదలో నిలిచిన సోపతి, చెప్పకుండానే అర్థం చేసుకునే అనంత ఆనందబంధం - స్నేహం. కావ్యంలాంటి జీవితంలో తియ్యని జ్ఞాపకం స్నేహం.. అందుకే ప్రపంచమంతా నీకు దూరమైనప్పుడు.. నీకు దగ్గరయ్యే వాడే నిజమైన స్నేహితుడని ఓ మహనీయుడు అన్నాడు. జాన్‌జిగిరీలే కాదు.. హితులు, సన్నిహితులూ కలిసి సోపతి తీపిని పంచుకునేందుగు 'గజిబిజీ' జీవనంలో ఏడాదికి ఒక రోజైనా కావాలి కదా. అందుకే నేడు దోస్తుల దినోత్సవం కుచ్ మీఠా హోజాయ్..!



# స్నేహమేరా జీవితం...

■ మతాలు వేరైనా వీరిద్దరు ఒకటే ..■ ఇరువర్గాల పండగలకు హాజరు.. శభకార్యాలకు సైతం
■ స్వార్థం లేనిది స్నేహం ■ బంధువుల్లోనూ ఆశ్చర్యం ■ నేడు స్నేహితుల దినోత్సవం ■ సెలబ్రేషన్స్‌కు యూత్ ప్లాన్స్

కావ్యంలాంటి జీవితంలో తియ్యని జ్ఞాపకం స్నేహం.. అందుకే ప్రపంచమంతా నీకు దూరమైనప్పుడు.. నీకు దగ్గరయ్యే వాడే నిజమైన స్నేహితుడని ఓ మహనీయుడు అన్నాడు.. పట్టరాని సంతోషంలో.. ఏమీ సాధించలేమనే నిరాశలో.. సమాజం కాదన్న క్షణంలో.. వెన్నంటి నిలిచేది స్నేహం... ప్రేమకుల రోజు తర్వాత అంత ఉత్సాహాన్నిచ్చేది స్నేహితుల దినోత్సవమే.. ఆగస్టు మొదటి ఆదివారం నిర్వహించుకునే ఈమైత్రి దినోత్సవానికి పట్టణం, పల్లె సిద్ధమైంది.. ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలోనూ స్నేహితుల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకునేదుకు స్నేహితులు ఉత్సాహపడుతున్నారు.. ఆ రోజున సరదాగా గడిపేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.. మైత్రి దినోత్సవం కోసం అందమైన డిజైన్లతో కూడిన గ్రీటింగ్ కార్డులు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు ఇప్పటికే మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి... ప్రాణమిత్రులకు అందజేసే బొకేలు కూడా సిద్ధమవుతున్నాయి.. కొన్ని కంపెనీలు బ్రాస్‌లెట్స్, రింగులు, స్టీల్ కోటెడ్ పెరల్స్ ఇంకా వివిధ రకాల ఉత్పత్తులను విక్రయానికి ఉంచాయి.. గ్రీటింగ్ కార్డుల ధరలు 10 రూపాయల నుంచి 300రూపాయల వరకు ఉన్నాయి.. ఫ్రెండ్ షిప్ బ్యాండ్ ధర ఐదు రూపాయల నుంచి ప్రారంభమవుతోంది.. వీటితో పాటు ఆకర్షణీయమైన గిఫ్టులుకూడా సిద్ధమయ్యాయి.. వీటి ధర రూ.50నుంచి వేయివరకు ఉందని వ్యాపరులు చెబుతన్నారు.

స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అన్నారు. బంధుత్వాల కన్నా బలమైన బంధం స్నేహ బంధం. కష్టకాలంలో నేనున్నాంటూ వెన్నుతట్టి అండగా నిలిచేది స్నేహితుడే. అందుకే స్నేహితుల ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. వారి కోసమే నేడు ప్రత్యేకమైన స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మా రింది. స్నేహం కోసం ప్రాణమివ్వడం కష్టమేమీ కాదు. అంతటి త్యాగం చేసే స్నేహితున్ని పొందటమే కష్టం. స్నేహం ఆపదలో ఆపన్నహస్తం అందిస్తుంది. లక్ష్యసాధనలో స్ఫూర్తిగా నిలుస్తుంది. ఆత్మీయతను, అనురాగ బంధాన్ని నిలిపి పరిమళింపచేస్తుంది. అలాంటి మిత్రుల గుర్తుగా స్నేహితుల దినోత్సవం జరు పుకుంటారు. దేవుడు ఏర్పరచిన, మనుషులు ఏర్పర్చుకున్నా విలువైన, అపూరూ పమైన బంధమే స్నేహం. డబ్బు, హోదా, పదవీ.. ఇవేవి చేయలేనిది స్నేహం వల్ల సాధ్యమవుతుంది.

## స్నేహం పదిలంగా ఉండాలంటే..

- మీరు చిన్నప్పుడు ఎక్కువగా గడిపిన ప్రదేశంలో మీ స్నేహితుడిని కలిసేందుకు ప్రయత్నించండి.. దీంతో పాతజ్ఞాపకాలు మీ మదిలో మొదలి స్నేహం మరింత బలపడుతుంది.
- మీ స్నేహితుడికి ఇష్టమైన పాటతోగానీ, ఇష్టమైన పూలతో గానీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలపిండి.
- మీరెక్కడైనా కలిసి భోజనం చేస్తే మొదట మీ స్నేహితుడికి ఇష్టమైన ఐటమ్‌ను ఆర్డర్ చేయమనండి
- పాత స్నేహితుల ఫోన్ నంబర్లు సేకరించి వాళ్లు ఆశ్చర్యపడేలా శుభాకాంక్షలు తెలపండి.
- స్నేహితులు మీకు సమీపంలో ఉంటే వారికి స్వయంగా వెళ్లి శుభాకాంక్షలు తెలపండి..
- మీ స్నేహితునికేదైనా గిఫ్ట ఇవ్వాలనిపిస్తే దూర ప్రాంతాల నుంచి తన కోసం తెచ్చింది గానీ, తాను అమితంగా ఇష్టపడే వస్తువును గానీ గిఫ్టగా ఇవ్వండి.











# ఉమ్మడి జిల్లాకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పురస్కారాలు






- ఉమ్మడి జిల్లాకు పతకాల పంట..
- గవర్నర్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డులు
- స్వీకరించిన కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ ధోత్రే ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌కు గోల్డ్ మెడల్.. నిర్మల్ జిల్లా పెంబికి కాంస్య పతకం..
- ఆసిఫాబాద్ జిల్లాకు అత్యుత్తమ పురస్కారం..

**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

అభివృద్ధిలో వెనుకబడ్డ నార్నూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో మండలానికి జాతీయస్థాయిలో బంగారు పతకం దక్కింది. నీతి అయోగ్ సంపూర్ణ అభియాన్ సమ్మాన్ సమరోహ కార్యక్రమములో భాగంగా ప్రతిభ కనపరిచిన జిల్లా, మండల అధికారులను శనివారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ విష్ణు దేవ్ వర్మ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు బంగారు పతకం అందజేశారు. డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్, ఎంపీడీవో రాథోడ్ గంగా సింగ్, ఏపీఎం మైస రమేష్, సీడీపీవో శారద, వ్యవసాయ అధికారి రమేష్‌కు ఉత్తమ సేవ, ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన జిల్లా అధికారులకు చ బ్లాక్ స్థాయి అధికారులకు గవర్నర్ అభినందనలు, తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు పేర్కొన్నారు.

### పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో కాంస్య పతకం

**నిర్మల్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాకులలో కీలకంగా నిలిచిన నిర్మల్ జిల్లా పెంబి బ్లాక్‌కు కాంస్య పతకం లభించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో పెంబి బ్లాక్ నాల్గవ స్థానంలో నిలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, పెంబి బ్లాక్‌కు జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు రావడం గర్వకారణం. ఇది సమిష్టి కృషికి నిదర్శనం. ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్‌గా మారిన పెంబి మనందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ పోషకాహారం అందజేతలో వందశాతం పనితీరు, భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల పంపిణీలో 94 శాతం పురోగతిని పెంబి బ్లాక్ సాధించిందని కలెక్టర్ వివరించారు.

### సంపూర్ణత అభియాన్‌లో కొమురంభీం జిల్లా అత్యుత్తమం

**ఆసిఫాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహణలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచింది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్ లో అత్యుత్తమ సేవలు అందించిన ఆసిఫాబాద్ జిల్లా తరపున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం పొందారు.

### సంపూర్ణత అభియాన్‌లో ఉట్నూర్ ఐటిడీఏ

**ఉట్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో ఉట్నూర్ ఐటిడీఏ అత్యుత్తమంగా నిలిచింది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్‌లో సంపూర్ణత అభియాన్‌లో భాగంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమ ఫలాలు అందించడంలో అత్యుత్తమ సేవలు అందించిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం పొందారు.

# న్యాయవాదులు వృత్తిలో తృప్తి పొందాలి

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జి.చంద్రయ్య
- ఉట్నూర్ కోర్టులో న్యాయవాదులతో సమావేశం
- రిటైర్డ్ న్యాయమూర్తి జి.చంద్రయ్యను సన్మానించిన న్యాయవాదులు



**ఉట్నూర్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

న్యాయవాదులు వృత్తిని సేవాభావంతో చేస్తే వృత్తిలో తృప్తి దొరుకుతుందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి విశ్రాంత మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జి. చంద్రయ్య అన్నారు. శనివారం ఆయన ఉట్నూర్ మేజిస్ట్రేట్ కోర్టును సందర్శించారు. ఈ సంధర్భంగా కోర్టును పరిశీలించారు. అనంతరం కోర్టు హాలులో న్యాయవాదులు కోర్టు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు వృత్తిలో రాణించుటకు పాటించాల్సిన విధానాల గురించి న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి బాపురెడ్డి ఉపాధ్యక్షుడు బానోత్ జగన్ నాయక్ ప్రధాన కార్యదర్శి బి. జైవంత్ రావు కోశాధికారి శ్రీనివాస్ న్యాయవాదులు పవార్ వసంత్ రావు కుడెల్లి అశోక్ చంద్రమౌళి వినోద్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రతీ ఆదివాసీ గూడల్లో

# ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవాలి

### రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం పిలుపు

**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని త9న ప్రతి ఆదివాసీ గూడల్లో పండగల జరుపుకోవాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా 9న ఆసిఫాబాద్‌లో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, అన్ని ఆదివాసీ తెగలు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో రాజ్ గోం డ్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ రావు, శ్యామ్ రావు, జంగు. శేష్ రావు, శ్యామ్ రావు, సునీల్, రాజు, ఉపేందర్, హన్ను పటేల్, విజయ్, మనోహర్, మారుతీ, మాణిక్ రావు, సూర్యబాన్ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# భరణం కింద భార్యకు రూ.కోటికి పైగా చెల్లించిన భర్త


ఆదిలాబాద్ జిల్లా కోర్టు తీర్పు

**ఆదిలాబాద్, ఆగస్టు 2 (ప్రభాత సమాచారం)**

ఓ భార్యకు భరణం కింద రూ. కోటి కి పైగా భర్త చెల్లించాలని జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. స్థానిక సంజయ్ నగర్ లో నివాసం ఉండే ఓ మహిళ, నార్నూర్ కు చెందిన ఆమె భర్త కొన్నాళ్ల కిందట విడిపోయారు. వీరికి ఇద్దరు మగ సంతానం. కాగా భార్య భర్తపై భరణం కేసు పెట్టింది. దింతో అడ్వకేట్ నిఖిలేశ్ తొగరి కేసు వాదించారు. కాగా భార్యకు భరణంగా రూ.72 లక్షలు, పిల్లల చదువు కోసం రూ. 70 లక్షలు చెల్లించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు తీర్పు వెలువరించారు. ఈ మేరకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో పిల్లలకు, భార్యకు అందజేశారు. అనంతరం ఇద్దరు పిల్లల పై చదువులకు అవసరమైన ఖర్చంతా తండ్రి చెల్లించేలా ఆదేశించారు.